క్లుప్తంగా

విద్యార్థులు చదివేలా బోధన ఉండాలి



ఖలీల్‌వాడి: నగరంలోని కోటగల్లీలోని శంకర్‌భవన్ స్కూల్‌ను శుక్రవారం సౌత్ ఎంఈవో సాయారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి చదవడం రాయడం నేర్చుకునే విధంగా బోధించాలని ఎంఈవో తెలిపారు. ఐదవతరగతి ఇంగ్లిష్ బోధనను తరగతి గదిలో పరిశీలించి, టీచర్ చెప్పిన పాఠాన్ని విన్నారు. టీచర్ల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ రామచందర్ గైక్వాడ్, టీచర్లు ప్రసన్న, లక్ష్మి, మమత, సౌందర్య, ముకుంద్, నందిని, సంతోష్‌లు ఉన్నారు.

స్వచ్ఛ పక్వాడ ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలలో స్వచ్ఛ పక్వాడ పన్నెండు రోజుల కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తొలి రోజులో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే స్వచ్ఛభారత్ సుందర్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టీవీల వితరణ



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దువ్వూరి సంజీవ్‌రెడ్డి రెండు టీవీలను వితరణ చేసినట్లు పీజీహెచ్ఎం సతీష్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. రూ.80 వేల విలువ గల 65 ఇంచుల రెండు టీవీలను 6, 7 తరగతులకు డిజిటల్ బోధన కొరకు అందించారని ఆయన తెలిపారు. పాఠశాలలో బాలురు, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లను త్వరలోనే నిర్మింపచేస్తానని సంజీవ్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. పాఠశాలకు సహయ సహకారాలు అందజేస్తున్న దాత సంజీవ్‌రెడ్డికి పాఠశాల తరపున హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు.

బకాయిలను వెంటనే విడుదల చేయాలి



ఖలీల్‌వాడి: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ అన్నారు. శుక్రవారం నగరంలోని నాందేవ్‌వాడలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చిన, ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దీపిక, విగ్నేష్ , నాగేంద్ర, విశాల్, సుజిత్, గోవింద్, మనోజ్ , మేఘన,ఆనంద్ రాహుల్,తదితర నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

- డీపీఎం మోహన్
- కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ



కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న డీపీఎం మోహన్

డిచ్‌పల్లి: మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఐకేపీ డీపీఎం (నాన్ ఫార్మ్) మోహన్ సూచించారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలపరిషత్ కార్యాలయంలో డిచ్‌పల్లి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, ఇందల్వాయి మండలాలకు చెందిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి మార్కెటింగ్ కమిటీ మెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జిలకు డీపీఎం శిక్షణ నిచ్చారు.ఈ నాలుగు మండలాల్లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో 33 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మార్కెటింగ్ కమిటీ మెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం లు రవీందర్‌రెడ్డి, చిన్నయ్య, సునీత, గంగాదర్, ఐకేపీ సీసీలు ఉన్నారు.

రైతులు మద్దతు ధరను పొందాలి



మంచిప్పలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఎన్ రేఖ

మోపాల్: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర, బోనస్ పొందాలని తహసీల్దార్ ఎన్ రేఖ సూచించారు. శుక్రవారం మండలంలోని మంచిప్ప గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సరోజిని, జీపీవో రాజన్న, నాయకులు రాజేష్, వీడీసీ చైర్మన్ ప్రవీణ్, సొసైటీ డైరెక్టర్లు ఎం సాయిలు,గొల్ల శ్రీనివాస్, సెంటర్ ఇన్‌ఛార్జి,సీసీ లత, రైతులు ముత్యంరెడ్డి, జగదీష్, మహేష్, గాంధారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, దేగాం సాయన్న, గ్యాము శోభన్, ఆసిఫ్, ఏవో నర్సయ్య, ఏపీయం సుదర్శ, సీసీలు సత్యానంద్, రాజేందర్, పుష్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం



ధర్పల్లిలో మాట్లాడుతున్న రిజ్వాన్ అర్షద్

ధర్పల్లి: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ అన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలకు చెందిన నాయకులుతో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ మాట్లాడుతూ.. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు కట్టబెడతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విధానంలో కార్యకర్తల చేతనే జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమని, కార్యకర్తలు తమ నాయకుడిని ఎన్నుకోవడం కాంగ్రెస్‌కే ప్రత్యేకత అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బలమూరి వెంకట్, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హం దాన్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, ఎంఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు చెలిమెల నర్సారెడ్డి, మనోహర్ రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది శేఖర్‌గౌడ్

సిరికొండ/నిజామాబాద్‌నాగారం : సిరికొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సీపీఆర్‌పై 108 సిబ్బంది శుక్రవారం అవగాహన కల్పించారు. గుండెపోటు, విద్యుత్ షాక్, అనుకోకుండా అపస్మారక స్థితిలోకి వెళ్లడం లాంటి అత్యవసర సమయాల్లో గుండెను సీపీఆర్‌తో తిరిగి పని చేసేలా చేయవచ్చని వివరించారు. అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు. 108 ఈయంటీ శేఖర్‌గౌడ్, పైలట్ సుధాకర్ పాల్గొన్నారు. నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో సీనియర్ డాక్టర్ టి.అరవింద్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ ఆదిత్య,వాకర్ సభ్యులు ఆయుష్ పురు షో తం, విజయ్ కుమార్, ఉమాప్రసాద్,లక్ష్మాన్ విజయ భాస్కర్ వాకర్, వెంకటేష్ , ప్రవీణ్, కలూర్ శ్రీను, దామా ఉదయ్, దామ నరేష్,ఆనంద్ కుమార్,సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీలో చేరిక



నిజామాబాద్ సిటీ: సీపీఎం పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు కటారి రాములు, పిట్ల నరేష్ ఆర్ఎస్పీ లో చేరారు. జిల్లాకేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ వీరిని ఆపార్టీ జిల్లా కన్వీనర్లుగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. వీరితోపాటు బాల ముకుంద, సయ్యద్ రఫీయుద్దీన్, సయ్యద్ ఇర్ఫాన్, ఖలీలుద్దీన్, మహమ్మద్ నిజాముద్దీన్, జావిద్ ఖాన్, వాజిద్ ఖాన్ తదితరులు ఆర్ఎస్పీ పార్టీలో చేరారు.

సీపీఎం నుంచి బహిష్కరణ

సీపీఎం నగర పార్టీలో పనిచేస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కటారి రాములు,పిట్ల నరేష్‌లను క్రమశిక్షణా చర్యల్లో భాగంగా బహిష్కరణ చేసినట్లు పార్టీ నగర అధ్యక్షురాలు సుజాత తెలిపారు.

ఉపాధిహామీ ప్రజావేదిక



మోపాల్:మండలకేంద్రంలోని రైతువేదికలో జాతీయ ఉపాధిహామీ పథకం నాలుగో విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శుక్రవారం నిర్వహించారు. ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 31, 2025 వరకు మండలంలోని 21 గ్రామపంచాయతీల్లో జరిగిన ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం అక్టోబర్ 10 నుంచి 16వ వరకూ తనిఖీలు చేసిందని ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. డీఆర్‌డీవో సాయాగౌడ్, జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్‌కు గ్రామాల వారీగా పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వివరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు రూ.15వేల వరకు జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీవో కిరణ్‌కుమార్, ఏపీవో సునీత, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీలు, తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



సిరికొండ/నిజామాబాద్ నాగారం : రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు సిరికొండ తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థిని వోల్కాజీ శ్వేత ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. శ్వేతను పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చి సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగే 69వ ఎస్‌జీఎఫ్ అండర్-19 విభాగంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.పీడీ నక్క కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కాకతీయ మహిళా జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఎన్నికైనట్లు పాఠశాల వాలీబాల్ కోచ్ సూరజ్ తెలిపారు. విద్యార్థినులు శ్రీమయి, అమృతలను కళాశాల యాజమాన్యం, కళాశాల ఉపాధ్యాయుల బృందం అ భినందించారు.

రాష్ట్ర జట్టుకు ..

నిజామాబాద్‌నాగారం:రాష్ట్ర సెపక్‌తక్రా జట్టుకు జిల్లాలోని పలువురు ఎంపికైనట్లు సెపక్‌తక్రా జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పురుషుల విభాగంలో ఉ దయ్ కుమార్, మహిళల విభాగంలో పూజిత,లా స్య ప్రియ ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 23 నుంచి 27 వరకు గోవాలో జరిగే 35వ సెపక్ తక్రా సీనియర్ నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు.

విద్యార్థులకు అభినందన

జక్రాన్‌పల్లి: రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ వాలీబాల్ పోటీలకు పడకల్ గ్రామానికి చెందిన వాల్కాజి చందన ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ తెలిపారు. ఇదే పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిగోట్ విద్యార్థిని ప్రణతి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమాచారి, వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి తెలిపారు. వీరు ఈ నెల 18 నుంచి 20 వరకు మహబూనగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. వీరిని పాఠశాలల్లో శుక్రవారం హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

తైక్వాండోలో క్యూరియస్ అకాడమీకి పతకాల పంట

నిజామాబాద్‌నాగారం: ఎస్‌జీఎఫ్ అండర్-17బాల బాలికల విభాగంలో జిల్లాస్థాయి తైక్వాండో టోర్నమెంట్‌లో క్యూరియస్ అకాడమీకి పతకాల పంట పడింది. శుక్రవారం పతకాలు సాధించిన క్రీడాకారులను అకాడమీ కోచ్ వినోద్‌నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. టోర్నీలో ఐదు బంగారు, ఆరు రజత, ఐదు కాంస్య పతకాలు సాధించారు.

వ్యవసాయ కళాశాల మంజూరుపై హర్షం



తెయూ క్యాంపస్‌లో మహేశ్‌కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి):రాష్ట్ర ప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడంపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా తెయూ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షుడు పుప్పాలరవి మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా వాసుల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రొఫెసర్ కనకయ్య, విద్యార్థి నాయకులు తర్ల లక్ష్మన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు జనార్దన్, అలియాస్, మహేష్, మధు, మహేందర్, దినేశ్, సునీల్,

జిల్లా విద్యారంగానికి వ్యవసాయ కళాశాల కీలకం



మాట్లాడుతున్న పంచరెడ్డి చరణ్

ఖలీల్‌వాడి: జిల్లా విద్యారంగానికి వ్యవసాయ కళాశాల కీలకమని తెలంగాణ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పంచ రెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పంచరెడ్డి చరణ్ మాట్లాడుతూ జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడంలో కీలకపాత్ర పోషించిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకు టీయూ పూర్వ విద్యార్థుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దత్తు, సతీశ్, రమేష్, మీరన్‌అలీ, అయూబ్, విశాల్ జగన్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వండి



తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతి పత్రం అందజేస్తున్న జిల్లా బీసీ జేఏసీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్‌కు తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది మద్దతు తెలుపాలని బీసీ జేఏసీ జిల్లా నాయకులు పోతంకర్ లక్ష్మీనారాయణ కోరారు. ఈమేరకు బీసీ జేఏసీ నాయకులు శుక్రవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు బొబ్బిలి నర్సయ్య, సంగరాజు, వసంత్‌రావు, అనిల్‌కుమార్, శ్రీనివాస్, నర్సింహరావు, సాయాగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ ఫర్ జస్టిస్ పేరిట శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ కు తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ డిగ్రీ అండ్ పీజీ కాలేజెస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని టీయూపీఏసీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. జైపాల్ రెడ్డి, నరాల సుధాకర్, ట్రెజరర్ శ్రీనివాస్ రాజు లు శుక్రవారం తెలియజేశారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

సిరికొండ/నిజామాబాద్ రూరల్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం శనివారం ఇచ్చిన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బండారి నరేష్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని రాష్ట్ర చేనేత పద్మ సమైక్య గౌరవ అధ్యక్షులు సిలివేరి గణేష్ కోరారు. శుక్రవారం కోటగల్లిలో గల జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండ రామ్మోహన్ నర్సింలు గౌడ్, బీసీ సంక్షేమ సంఘంజిల్లా గౌరవ అధ్యక్షులు అంకం రాజేందర్, నాగరాజు, రాములు, తదితరులున్నారు.

నిజామాబాద్ నాగారం: బీసీ బంద్ 'బంద్ ఫర్ జస్టిస్' కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆటో యూనియన్ జేఏసీ నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, సభ్యులు వారిని కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీ బంద్‌కు టీజీవో, టీఎన్జీవోఎస్ మద్దతు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నరాల సుధాకర్ వారిని కలిసి వినతి పత్రం అందజేశారు. టీజీవో అధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ బీసీ 42 శాతం రిజర్వేషన్ సమంజసమైందే ఉద్యోగులలకు బహుజనుల, పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ బంద్‌కు నాయిబ్రాహ్మణ సెలూన్‌షాపు యజమానుల సంఘం సభ్యులు మద్దుతు తెలిపారు, ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ ను వారు కలిశారు.తెలంగాణ బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీ)నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రేవంత్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర బంద్‌కు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గైని గంగారాం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా పూలాంగ్ వద్ద బంద్ కు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, రూరల్ మండలం అధ్యక్షులు బేగరి శోభన్, దండు అనిల్, మారుతీ, యువజన నాయకులు ప్రశాంత్, సుభాష్, మహిళా నాయకులు మంజుల, ఈశ్వారి రాజమణి, భూలక్ష్మి, లావణ్య, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

ఖలీల్‌వాడి/మోపాల్/నిజామాబాద్ అర్బన్/నిజామాబాద్ సిటీ/ఇందల్వాయి/సుభాష్‌నగర్ : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని బీసీ జెఏసీ ఇచ్చిన బంద్‌కు నిజామాబాద్ జిల్లా టస్మా మద్దతు ప్రకటిస్తున్నట్లు టస్మా జిల్లా కార్యదర్శి అనుముల క్రాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాలు ఇచ్చిన శనివారం బంద్‌కు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సంఘాల రాష్ట్రవ్యాప్త బంద్‌కు మాదిగ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐక్య బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్‌కు బీఎల్‌టీయూ మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ తెలిపారు.రాష్ట్ర బంద్‌లో అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని ఇందల్వాయి బీసీ జేఏసీ నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో బంద్‌కు సంభందించిన వాల్ పోస్టర్లను ఆటో డ్రైవర్లకు, దుకాణ యజమానులకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీనిచ్చి మోసం చేస్తోందని, శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతును ఇస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ప్రకటించారు. ఈమేరకు ఒక ప్రకటనను విడుదల చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఐరాడ్, ఈడార్ అప్లికేషన్ ఉపయోగించి బ్లాక్ స్పాట్స్ ప్రమాదాలు నివారిస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,35,600	వెండి(కిలో)	1,88,000
22 క్యారెట్స్	1,24,967		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	80
బీరకాయ	50	100	దోసకాయ	30	60
దొండకాయ	50	100	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	60	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	80
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	40	80
పుదీనా	60	120	గోరుచిక్కుడు	50	100
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

సంక్షిప్తం

టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

నిజామాబాద్ సిటీ: దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న టపాసుల దుకాణాల దుకాణదారులు కార్పొరేషన్ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రవీంద్ర సాగర్ సూచించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో శ్రద్ధానంద్ గంజ్‌లోని ప లు దుకాణాలను తనిఖీచేశారు. బల్దియా నుంచి అనుమతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం శారు.ప్రతీ సంవత్సం పోలీ సు శాఖ, అగ్నిమాపక శాఖతోపాటు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకోనందుకు వివరణ ఇ వ్వాలని దుకాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ తనిఖీల్లో శానిటేషన్ఎస్ఐలు,జవాన్లు,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

సుభాష్‌నగర్: నగరంలోని ముబారక్‌నగర్, తిలక్‌గార్డెన్, దుబ్బ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతుల కారణంగా మూడో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టౌన్-2 ఏడీఈ ఆర్ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పవర్‌హౌజ్ సబ్‌స్టేషన్ 11 కేవీ పరిధిలోని శంభుని గుడి, నటరాజ్ ఫీడర్ల కింద ఉన్న చెట్లను తొలగించడానికి శనివారం ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బంగారంతో బెంగాలి కార్మికుడి పరారు

నిజామాబాద్ అర్బన్: బెంగాళి కార్మికుడు బంగారంతో పరారీ అయ్యాడు. ఈఘటన నగరంలోని ఒకటో పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ముగ్గరు బంగారు దుకాణాల నిర్వాహకులు ఆభరణాల తయారీ కోసం బెంగాలి కార్మికుడికి 16 తులాల బంగారం అందజేశారు. ఈబంగారం తీసుకొని అతను పరారు కావడంతో దుకాణాల నిర్వాహకులు పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు.

మ్యాట్రిమోనీ పేరుతో మోసం

నిజామాబాద్ అర్బన్: నగరంలోని కుమార్‌గల్లికి చెందిన ఓ యువకుడి మ్యాట్రిమోనీ సైట్‌లో మోసపోయాడు. ఈ మేరకు శుక్రవారం ఒకటో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాలు ఇలా ఉన్నాయి. కుమార్‌గల్లీకి చెందిన ఓ యువకుడు పెళ్లి చేసుకునేందుకు మ్యాట్రిమోనీసైట్ ను సందర్శించాడు. ఇందులో ఓ యువతి పెళ్లి చేసుకునేందుకు అంగీకరించింది. తాను అమెరికాలో ఉన్నానని రెండు రోజుల్లో ముంబయికి వస్తున్నట్లు పేర్కొంది.రెండు రోజుల తరువాత మళ్లీ యువకుడికి ఫోన్‌చేసి తాను ముంబయిలో ఉన్నానని నావద్ద అమెరికా కరెన్సీ ఉండడంతో పోలీసులు అరెస్టు చేశారని నీవద్దకు రావాలంటే రూ.లక్ష 50 వేలు పంపాలని పేర్కొనగా యువకుడు డబ్బులు పంపించాడు. అనంతరం మళ్లీ ఫోన్‌చేసి మళ్లీ రూ. 3 లక్షలు కావాలంటూ పేర్కొంది. దీంతో అనుమానం వచ్చిన యువకుడు ఒకటో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు

తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం జిల్లా కన్వీనర్‌గా ప్రేమ్‌లాల్

నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్ నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కవి రచయిత, బానోతు ప్రేమ్ లాల్ ను తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం నిజామాబాద్ జిల్లా కన్వీనర్ గా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రేమ్ లాల్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో కన్వీనర్‌గా నియమించడంపై ఉపేందర్ రెడ్డి, సతీష్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ కార్యక్రమం శుక్రవారం గుండారం పాఠశాలలో నిర్వహించారు. ఇందులో 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించారు. హెచ్ఎం అహల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

ఇందల్వాయి: ఇందల్వాయిలో నూతనంగా నిర్మించిన స్పందన ఆస్పత్రిని రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి, జిల్లా ఇంచార్జ్, ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఆధునిక వసతులతో ఆస్పత్రి ఏర్పాటు చేయడం శుభ పరిణామమని వారు అన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బీఎల్‌టీయూ అధ్యక్షుడు దండి వెంకట్ కోరారు. శుక్రవారం బల్దియా కార్యాలయంలో కమిషనర్ దిలీప్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టి. సంజయ్ , మంగేష్ కాంబ్లె,గజానంద్,కె.శీను,ఎం.అనిల్, రేఖా,శాంతాబాయి,మౌనిక,సమాంతలున్నారు.